**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 23.07.2015
విజయవాడ

# కార్మికుల పట్ల టిడిపి వైఖరి సరికాదు

**- పి.మధు సిపియం రాష్ట్ర కార్యదర్శి**

## నేడు కలెక్టరేట్ల ముట్టడికి మద్దతు

కార్మికులపట్ల టిడిపి అనుసరిస్తున్న వైఖరి సరికాదని, రాజకీయం చేయాలనుకుంటే ప్రతిపక్షాలూ రాజకీయ కోణంలోనే చూస్తాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. గురువారం సాయంత్రం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడారు. కార్మికుల సమ్మెలు అణచివేస్తామని, మున్సిపల్ కార్మికులు పనిలోకొస్తేనే చర్చలు చేస్తామనే ప్రభుత్వ వైఖరి సరికాదని పేర్కొన్నారు. దీనిపై కేబినెట్లో చర్చించడమంటే రాజకీయం చేయడం తప్ప మరొకటి కాదని అన్నారు. ప్రభుత్వం అదే విధంగా వ్యవహరిస్తే ప్రభుత్వ సవాల్‌ను ప్రతిపక్షాలన్నీ స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికులను బెదిరించి లంగదీసుకుందామనుకుంటే కుదరని, అవసరమైతే మరోనెలరోజులు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సిందిపోయి ఏకపక్షంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె న్యాయబద్ధమైందని అనేక ప్రజా, దళిత సంఘాలు మద్దతు తెలిపాయని అన్నారు. గతంలోనూ ఐకెపిలు, అంగన్‌వాడీలను ఇబ్బందిపెట్టినట్లుగానే మున్సిపల్ కార్మికులను ఇబ్బంది పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. దీన్ని సహించబోమని అన్నారు. కార్మికుల సమస్యలు ఉత్పన్నమవుతుంటే వాటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఇంకా రెచ్చగొట్టే విధంగా వ్యహరిస్తోందని పేర్కొన్నారు. కార్మికుల సమ్మెను సమస్యల కోణంలోనే చూడాలని, రాజకీయ కోణంలో చూడొద్దని వైఖరి మార్చుకోవాలని ఆయన తెలిపారు. శుక్రవారం కార్మికులు చేయతలపెట్టిన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమానికి సిపిఎం తరుపున పూర్తి మద్దతు ప్రకటించారు.

**ఇంజనీర్లు పనికిరాకపోతే సిఎం పనికిరానట్లే**

రాజధాని నిర్మాణంలో విషయంలో స్వదేశీ ఇంజనీర్లు పనికిరారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ జాతి గర్వించదగ్గ ప్రాజెక్టులు స్వదేశీ ఇంజనీర్లే నిర్మించారని తెలిపారు. ప్రపంచప్రఖ్యాతి గాంచిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కె.ఎల్.రావు లాంటి వారందరూ ఇక్కడివారేనని తెలిపారు. అటువంటి ఇంజనీర్లను అవమానించే విధంగా వ్యవహరించడం సరైందికాదని పేర్కొన్నారు. స్వదేశీ ఇంజనీర్లు పనికిరాకపోతే ముఖ్యమంత్రిగా చంద్రబాబూ పనికిరాడని అన్నారు. ఆయన పదవికి రాజీనామా చేసి సింగపూర్ మంత్రిని తెచ్చి పెట్టుకోవాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

ఆర్. లక్ష్మయ్య

(ఆర్. లక్ష్మయ్య)
ఆఫీసు కార్యదర్శి